
## నిరుద్యోగ యువతకు జాబ్ మేళా .!

-ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి
-50 కంపెనీలలో 10వేల ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

**తాండూరు, మే 22, ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని నిరుద్యోగయువతకు స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఉపాధి కల్పించేందుకు కృషిచేస్తున్నారు. గతంలో జాబ్‌మేళా నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. తాజాగా మరోసారి జాబ్‌మేళా నిర్వహిస్తున్నారు. ఈ నెల29న తాండూరు పట్టణంలోని వినాయకకన్వెన్షన్‌లో ఉదయం 10గంటలనుంచి సాయంత్రం 5గంటలవరకు మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే మనోమార్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణరాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ఆండ్ మార్కెటింగ్ మిషన్(ఈజిఎంఎం) ఆధ్వర్యంలో మెగా ఉద్యోగమేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగయువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువతీయువకులు విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
# వార్త

## మేడ్చల్ మండలంలో పర్యటించిన బీహార్ రాష్ట్ర సర్పంచ్‌లు

**మేడ్చల్, మే 22, ప్రభాతవార్త:**
గ్రామ పంచాయతీల పని తీరును తెలుసుకోవడానికి గాను బీహార్ రాష్ట్ర సర్పంచ్‌ల బృందం మేడ్చల్ మండలంలో పర్యటించారు. ఎన్ఐఆర్‌డిలో శిక్షణ తీసుకుంటున్న బీహార్ రాష్ట్ర సర్పంచ్‌లు శిక్షణలో భాగంగా గురువారం మండలంలోని రాజబొల్లారం, నూతన్‌కల్ గ్రామాలను 50మంది బృందం సభ్యులతో వేరువేరుగా సందర్శించారు. ఈసందర్భంగా వారు గ్రామ పంచాయతీ పని తీరును అడిగి, రికార్డుల నిర్వహణను తెలుసుకున్నారు. అదేవిధంగా పంచాయతీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నర్సరీ, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, సెగ్రిగేషన్ షెడ్లను సందర్శించి పరిశీలించారు. కాగా తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవడానికి ఈపర్యటన ఎంతో ఉపయోగకరంగా ఉందని సర్పంచ్‌లు సంతృప్తి వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ వసంతలక్ష్మి, ఎంపిఓ సునీత, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి వినూత్న, పంచాయతీ కార్యదర్శులు రవీందర్‌రెడ్డి, ఉమాదేవి, ఎన్ఐఆర్‌డి సభ్యుడు సైదీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్లపై విచారణ వేగవంతం

-వారంరోజుల్లో నివేదికకు డిఐజి ఆదేశం?
-తాండూరులో అక్రమాలపై ఎమ్మెల్యే ఆగ్రహం
-ఎవరినీ వదలొద్దని ఆదేశాలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే 22, ప్రభాతవార్త:**
తాండూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ప్లాట్ల రిజిస్ట్రేషన్‌పై ఉన్నతాధికారులు సీరియస్‌గా ఉన్నారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ డిఐజి తీవ్రంగా స్పందించారని అధికారవర్గాల సమాచారం. తాండూరు మున్సిపల్ పరిధిలో జనవరినుంచి ఇప్పటివరకు జరిగిన ప్లాట్ల క్రయవిక్రయాల ఫైళ్లను తీసుకురావాలని ఆదేశించినట్లు సమాచారం. నిబంధనలకు పాతర వేసి డాక్యుమెంట్లకు పచ్చజెండా ఊపిన ఓ కీలకమైన ఉద్యోగిపై వేటువేసిన యంత్రాంగం సమగ్ర విచారణకు ఆదేశించింది. ఈవ్యవహారంలో ఇంకా ఎంతమంది బాధ్యులు ఉన్నారనే కోణంలో ఆరా తీస్తున్నారు. వారంరోజుల్లో విచారణ పూర్తికావచ్చని భావిస్తున్నారు. దాంతో శాఖ అధికారులు, ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. ఇక్కడ జరిగిన వ్యవహారాన్ని పూసగుచ్చినట్లు చెప్పేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారు. రాజకీయ పెద్దల పేర్లు చెప్పుకొని అధికారులను బెదిరించి కొంతమంది రిజిస్ట్రేషన్లు జరిపినట్లు ప్రాథమిక విచారణలోవెల్లడించినట్లు సమాచారం. రియల్టర్లను ఇళ్లకు పిలిపించి బెదిరింపులకు గురిచేశారని తెలిసింది. వివిధ రాజకీయపార్టీల్లో పనిచేస్తున్న కొంతమంది నాయకులు సిండికేట్‌గా మారి వ్యవహారం నడిపినట్లు సమాచారం. పరిపాలనా వ్యవహారాల్లో కొందరు డాక్యుమెంట్ రైటర్లు మితిమీరిన జోక్యం చేసుకుంటున్నారు. వారివల్ల తాము విధులు నిర్వహించలేని పరిస్థితి నెలకొందని ఉన్నతాధికారుల వద్ద పలువురు ఉద్యోగులువాపోయారు. ఇదివరకు పనిచేసిన పూర్యానాయక్ నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేసేందుకు నిరాకరించారు. దాంతో ఆయనపై ఎన్ని ఒత్తిళ్లు చేసినా ఫలితం లేకపోయింది. ఆయన బదిలీపై వెళ్లగానే పరిస్థితి శృతిమించిందని అంటున్నారు. నిబంధనల ప్రకారం డిటిసిపి లేఅవుట్లకు రిజిస్ట్రేషన్ చేయాలని, ఎల్ఆర్ఎస్ పూర్తయిన ఫైళ్లను మాత్రమే ముట్టుకుంటామని కొంతమంది ఉద్యోగులు స్పష్టం చేసినా లీడర్ల ఒత్తిళ్లకు తొలగ్గక తప్పలేదని ఉద్యోగులు వాపోతున్నారు. ఇటీవల ఇన్చార్జ్ అధికారి రెండువారాలపాటు సెలవులపై వెళ్లడంతో మరింత పేట్రేగిపోయారు. రాత్రి 9గంటల వరకు ఆఫీసు తెరుచుకుని లావాదేవీలు జరిపినట్లు తెలుస్తున్నది. తాజావ్యవహారంపై స్థానిక ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి, ఆయన సోదరుడు బి.శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరించాలని ఉన్నతాధికారులకు సూచించారు. ఇంకా ఎవరెవరు ఉన్నా వదిలిపెట్టవద్దని స్పష్టంచేశారు. రెవెన్యూశాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో ఎమ్మెల్యే సోదరుడు బి.శ్రీనివాస్‌రెడ్డికి సత్సంబంధాలు ఉన్నందున తాండూరు వ్యవహారంపై ఉన్నతస్థాయికి తీసుకువెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన రిజిస్ట్రేషన్లు రద్దుచేస్తే కీలకమైన అధికారుల మెడకూ ఉచ్చు బిగిసుకుంటుంది. అయితే, వీరికి భారీగా పెనాల్టీ విధించే అవకాశాలు ఉన్నాయి. ఇకపై ఇలాంటి ఇల్లీగల్ రిజిస్ట్రేషన్లు జరిపితే ఉపేక్షించబోమని అధికారులను హెచ్చరించినట్లు తెలిసింది.



తాండూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

## ఘనంగా అభయ ఆంజనేయస్వామి జయంతి

-పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్


ఆంజనేయస్వామి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

**శామీర్‌పేట, మే 22, ప్రభాతవార్త:**
దేవరయాంజాల్‌లోని శ్రీఅభయ ఆంజనేయస్వామి జయంతి కార్యక్రమం ఘనంగా కన్నుల పండుగగా జరిగింది. దీనిలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ పాల్గొని స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. గురువారం శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో శ్రీఅభయ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీస్వామివారి జయంతి కార్యక్రమం మాజీ సర్పంచ్ ఇ.శ్రీనివాస్‌ముదిరాజ్, హనుమాన్ యూత్‌సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొనటంతో ఆయనను మాజీ సర్పంచ్ ఇ.శ్రీనివాస్, నాయకులు, హనుమాన్ యూత్‌సభ్యులు ఘనంగా సన్మానించారు. దీనిలో మాజీ సర్పంచ్ ఇ.శ్రీనివాస్‌ముదిరాజ్‌తోపాటు పలువురు మాజీ కౌన్సిలర్లు ఇ.ఉమశ్రీనివాస్, పి.నర్సింగ్‌రావుగౌడ్, బి.యాదమ్మనర్సింగ్, డి.మల్లిఖార్జున్, మాజీ ఎంపిటిసి బి.జైపాల్‌రెడ్డి, రామాలయ చైర్మన్ పి.లక్ష్మినారాయణ, మాజీ చైర్మన్‌లు దాసరి గోపాల్‌రెడ్డి, పన్నాల సుధాకర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు పి.ప్రకాశ్‌గౌడ్, కె.గోవింద్‌యాదవ్, దూసరి మహేశ్‌గౌడ్, జూపల్లి శ్రీనివాస్, వి.పాండుగౌడ్, నాయకులు పి.నర్సింహ్మారెడ్డి, రాజు గౌడ్, టీచర్ నర్సింహ్మారెడ్డిలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితోపాటు గ్రామానికిచెందిన పలువురు భక్తులు భారీసంఖ్యలో పాల్గొని శ్రీస్వామివారిని దర్శించుకున్నారు. తరువాత ఆలయం వద్ద అన్నదాతలు మన్నె పురుషోత్తంరెడ్డి, కౌడ బాలకృష్ణ, బి.నాగేశ్‌గౌడ్, ఆర్.బాల్‌లింగంగౌడ్, కౌడ వెంకటేశ, ఇ.శ్రీనివాస్‌లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారంరాత్రి అభయ ఆంజనేయస్వామి జయంతిని పురస్కరించుకుని గ్రామపురవీధుల్లో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించగా భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య


ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ళ, మే 22, ప్రభాతవార్త:**
ఇల్లులేని నిరుపేద ప్రజలకు ఇళ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువవారం చేవెళ్ల మండలం సింగప్పగూడలో, చేవెళ్ల గ్రామంలోని సిపిఐ కాలనీలో నూతనంగా నిర్మించే ఇందిరమ్మ ఇళ్లకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇళ్లు మంజూరైన వారందరికి ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలందరికి ఇళ్లను మంజూరుచేయడానికి సిఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎంపిడిఓ హిమబిందు, చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, చేవెళ్ల నియోజకవర్గ నాయకులు సున్నపు వసంతం, చేవెళ్ల మార్కెట్‌కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల సహకారసంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకారసంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్‌కమిటీ డైరెక్టర్‌లు లక్ష్మారెడ్డి, పాండు, చేవెళ్ల మాజీ ఎంపిటిసి రాములు, చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మండలపార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, సీనియర్‌నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, ఆగిరెడ్డి, పడాల ప్రభాకర్, బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, కుంచం శివకుమార్, పోట్ట దయాకర్, మాజీ సర్పంచ్‌లు ఆలీ, వెంకటేశంగుప్తా, బీమయ్య, జాంగీర్, కేసారం శ్రీనివాస్, లావణ్య శంకర్, గోపాల్‌రెడ్డి, రాంచంద్రయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు పడాల రాములు, యాదిరెడ్డి, జనార్ధన్, సత్యనారాయణ, నరేందర్ పాల్గొన్నారు.

## ఒడిస్సాకూలీలలో ఇద్దరితో వెట్టిచాకిరి ఏడుగురి బాలకార్మికుల గుర్తింపు

-యజమానిపై కేసు నమోదు


ఇటుకబట్టీ వద్ద సందర్శించి విచారించిన తహసీల్దార్, అధికారుల దృశ్యం

**శామీర్‌పేట, మే 22, ప్రభాతవార్త:**
కేశవరం గ్రామ రెవెన్యూ పరిధిలో జగ్గంగూడ గ్రామానికి చెందిన తోకల మాధవరెడ్డి ఇటుకబట్టీ నడుపుతూ ఒడిస్సాకు చెందిన ఇద్దరి కూలీలతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని, ఏడుమంది పిల్లలు (బాలకార్మికల)తో పనిచేయిస్తున్నారని అధికారుల విచారణలో గుర్తించినట్లు యజమానిపై కేసు నమోదుకు సంబంధిత అధికారికి సిఫారసు చేసినట్లు మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. అయితే మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామ పరిధిలో తోకల మాధవరెడ్డి ఇటుకబట్టీని నడుపుతున్నారు. ఒడిస్సాకుచెందిన కూలీలు 28 కుటుంబాల వచ్చి ఇటుకబట్టీ వద్ద పనిచేస్తున్నట్లు తెలిపారు. ఒడిస్సానుంచి వచ్చినవారిలో పిల్లలు, మహిళలు, పురుషులు సుమారు 92మంది ఉన్నట్లు తెలిపారు. అయితే ఒడిస్సాకు చెందిన కూలీ తమను ఇటుకబట్టీ యజమాని ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వేధింపులకు, బెదిరింపులకు గురిచేస్తున్నారని ఇక్కడినుంచి ఒకకూలీ ఒడిస్సాకువెళ్లి అక్కడి ఎన్‌జిఓస్ సంస్థను ఆశ్రయించి బాధను వెలిబుచ్చినట్లు తెలిపారు. దీంతో ఆసంస్థవారు ఒడిస్సా ప్రభుత్వానికి ఫిర్యాదుచేయటం, అక్కడి అధికారులు తెలంగాణ ప్రభుత్వ దృష్టికి ఈ సమస్యను తీసుకరావటం, ఈవిషయంపై మేడ్చల్‌జిల్లా కలెక్టర్‌కు సమాచారం అందటంతో ఆర్డీఓ వెంటనే మూడుచింతలపల్లి, శామీర్‌పేట మండలాల తహసీల్దార్లకు ఆర్డీఓ ద్వారా విచారణ చేయాలని సమాచారం అందటంతో మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ వెంకటనర్సింహ్మారెడ్డి, శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డిలు ఇటుకబట్టీలను సందర్శించటం జరిగింది. వీరితో పాటు జిల్లా లేబర్ అసిస్టెంట్ కమిషనర్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అదికారి, స్థానిక పోలీసులు సందర్శించి విచారణ జరిపారు. అయితే గత కొన్నినెలల నుంచి ఇటుకబట్టీవద్ద ఒడిస్సాకుచెందిన 28కుటుంబాల కూలీలు పనిచేస్తున్నారని వీరిలో ఇద్దరిచేత వెట్టిచాకిరి చేయిస్తున్నట్లుగా, 7మంది బాలకార్మికులతో పనిచేయిస్తున్నారని విచారణలో తేలినట్లు తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి తెలిపారు. ఇటుకబట్టీ యజమాని తోకల మాధవరెడ్డిపై కేసు నమోదుచేయాలని సంబంధిత లేబర్ అధికారికి సిఫారసు చేయటం జరిగిందని అన్నారు. కూలీలను వారి స్వరాష్ట్రానికి పంపటం జరుగుతుందని తెలిపారు. ఇటుకబట్టీ వద్ద, గ్రామపంచాయతీ వద్ద కూలీలకు ఆశ్రయం కల్పించి వారిని ఒడిస్సాకు పంపటం జరుగుతుందని ఆయన తెలిపారు.

# బాల్యవివాహాలపై అవగాహన కోసమే బాల అదాలత్

-బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతాదయాకర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్మన్ సీతాదయాకర్‌రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే 22, ప్రభాతవార్త:**
మారుమూల గ్రామాలలో ఉన్నటువంటి పిల్లలకు, బాల్యవివాహాలపై అవగాహన కల్పిస్తూ న్యాయం జరిగేలా చూడాలనే ఉద్దేశ్యంతో బాల అదాలత్ కార్యక్రమాన్ని జిల్లాలో మొట్టమొదటి సారిగా చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతాదయాకర్ రెడ్డి అన్నారు. గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లల హక్కుల పరిరక్షణ సమస్యల పరిష్కారానికి బాల అదాలత్ కార్యక్రమంపై బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పిల్లల సమస్యలు, బాల్య వివాహాలు అరికట్టేందుకు పిల్లలకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేసి పూర్తిఅవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లలో రెవెన్యూ, పోలీస్, విద్య, ఆరోగ్య, వెల్ఫేర్, అన్నిశాఖల సమన్వయంతో ముందుకెళ్లాలని, జూన్‌లో బాల అదాలత్ కార్యక్రమం ఉంటుందని, అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పిల్లల హక్కుల పరిరక్షణ సమస్యల పరిష్కారానికి వచ్చే నెలలో మూడోవారంలో నిర్వహించబోయే బాల అదాలత్ కార్యక్రమం గురించి కమిషన్ చైర్పర్సన్ సీతాదయాకర్‌రెడ్డివివరించారు. పిల్లలకు ఆరోగ్యం, విద్య ముఖ్యమైనవని, వికారాబాద్ జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, వాటి నివారణకు తదుపరి కార్యాచరణ బాల్య వివాహరహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఇక్కడ సమన్వయంతో కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లాలో ఐసిడిఎస్, బాలల పరిరక్షణ విభాగం సేవలు గురించి జిల్లా సంక్షేమ అధికారిణి జయసుధ పవర్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలోని అనాథ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు వచ్చేలా చూడాలని కలెక్టర్, కమిషన్ సభ్యులు అపర్ణ కోరారు. జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ బొంరాస్‌పేట్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపికచేసామని, వైకల్యం కలిగిన పిల్లల ను, చికిత్సకు గుర్తించడం జరిగిందని కమిషన్ సభ్యులకు వివరించారు. పోక్సో, బాల్యవివాహ బాధిత బాలికలకు ప్రత్యేకగృహము, వసతిసదుపాయాలు కల్పించేవిధంగా చూడాలని కోరారు. విద్యాహక్కు చట్టంపై, ప్రైవేటుపాఠశాలలో అధికఫీజుల నియంత్రణ గురించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వెంకటేశం కమిషన్‌దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో కమిషన్ సభ్యులు అపర్ణ, చందన, సరిత, వచన్ కుమార్, వందనగౌడ్, ప్రేమలత అగర్వాల్, అదనపు కలెక్టర్ సుధీర్, సిడబ్ల్యుసి చైర్మన్ వెంకటేశం, డిఎస్పి శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో జాప్యం..

-జిల్లా కలెక్టర్‌తో అన్నదాతల మొర

**బొంరాస్‌పేట్, మే 22, ప్రభాతవార్త:**
కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతున్నదని అన్నదాతలు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తో మొర పెట్టుకున్నారు. గురువారం మండల పరిధిలోని మెట్లకుంట గ్రామంలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయానికి వచ్చిన అన్నదాతలు అకాల వర్షంతో పాటు ధాన్యం కొనుగోలులో జాప్యంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. స్పందించిన జిల్లా కలెక్టర్ తక్షణమే కేంద్రానికి వచ్చిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి టాకింగ్ చేసిన మిల్లులకు తరలించాలని సంభందిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏసిఎస్ఓ టోక్య నాయక్, డిఎంసిఎస్ రాము, తహసీల్దార్ పద్మావతి తదితరులు ఉన్నారు.


కలెక్టర్‌కు విన్నవించుకుంటున్న రైతులు

## వార్తకు స్పందన

-షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో కూల్చివేతలు
-ప్రహరీగోడ తొలగించిన మున్సిపల్ సిబ్బంది

## రోడ్డు ఆక్రమణపై మున్సిపల్ శాఖ సీరియస్


అక్రమ కట్టడాలను తొలగిస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, మే 22, ప్రభాతవార్త:**
షాద్‌నగర్ పట్టణంలోని న్యూ రాఘవేంద్ర కాలనీకి సంబంధించిన 20 ఫీట్ల రోడ్డును ఆక్రమించినట్లు అధికారుల విచారణలో తేలడంతో మున్సిపల్ అధికారులు చర్యలకు పూనుకున్నారు. మున్సిపల్ కమిషనర్ సునీత ఇటీవల మూడు రోజుల్లో ఈ అక్రమ కట్టడాలు తీసివేయకపోతే మున్సిపాలిటీ చర్యలకు పూనుకుంటుందని, దానికి అయ్యే ఖర్చు కూడా వసూలుచేస్తుందని అల్టిమేటం జారీచేస్తూ నోటీసు కూడా ఇచ్చారు. హలో షాద్‌నగర్ కెపి మీడియా గ్రూపులో వచ్చిన వార్తపై మున్సిపల్ శాక అధికారులు స్పందించారు. న్యూ రాఘవేంద్ర కాలనీకి సంబంధించిన 20 ఫీట్ల రోడ్డు వ్యవహారంలో ఆక్రమణకు పాల్పడిన పాత్లావత్ ప్రశాంత్ అనే వ్యక్తికి నోటీసులు జారీ చేశారు. మున్సిపల్ కమిషనర్ చెప్పినట్లుగానే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి సందీప్ ఆధ్వర్యంలో జెసిబి యంత్రం సహాయంతో రోడ్డుకు అడ్డంగాకట్టిన కాంపౌండ్‌వాల్‌ను కూలగొట్టారు. అదేవిధంగా రోడ్డుకు సంబంధించిన మిగతా పనులు త్వరలోనే పూర్తి చేసి ఆక్రమణలు మొత్తం తొలగించేస్తామని తెలిపారు. మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఫిర్యాదు చేసిన మార్కెట్‌కమిటీ డైరెక్టర్ కరుణాకర్ మున్సిపల్ తీసుకున్న చర్యలకు ధన్యవాదాలు తెలిపారు.

## పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్, మే 22, ప్రభాతవార్త:**
జిల్లాలో గ్రామపాలనా అధికారుల పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో గ్రామాపాలనా అధికారుల పరీక్షల నిర్వహణపై సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని, జిల్లాలో ఈ నెల 25న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలుర) వికారాబాద్‌నందు పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు పరీక్ష ఉంటుందని. పరీక్షకు గంట ముందే రావాలని, ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పరీక్ష నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ వాసు చంద్ర, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, ఏఓ ఫర్హీనాబేగం, సుపరింటెండెంట్ నేమత్‌హాలి, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఇడిఎం మహమూద్ పాల్గొన్నారు.

## వెలిజర్లలో వీధి కుక్కల దాడి.. గాయాలపాలైన వ్యక్తి..

**షాద్‌నగర్, మే 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వెలిజర్ల గ్రామంలో వీధి కుక్కల సమస్యల భయంకర స్థాయికి చేరుకుంది. సుమారు 200లకు పైగా శునకాలు గ్రామం నలుమూలలా సంచరిస్తూ ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. గురువారం ఉదయం ఆటోచౌరస్తా వద్ద ప్రణయ్ అనే యువకుడిపై ఈ శునకాలు గుంపుగా దాడిచేయడంతో ఆయువకుడి కాలికి తీవ్ర గాయమయ్యింది. నాలుగు కుట్లు వేసేంతలా గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. రోజు ఎవరో ఒకరు వీధి కుక్కల బారిన పడుతున్నారని, వృద్ధులు, మహిళలు, పిల్లలు బయటకు రావడానికే భయపడుతున్నారని, రాత్రి వేళల్లో ఇంటి బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ప్రతివీధికి పదికుక్కల చొప్పున ఉన్నాయని, ఇవన్నీ గుంపులుగా తిరుగుతూ మేకలు, ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిపై దాడులుచేస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాప్రతినిధులు, పంచాయతీ సభ్యుల సహకారంతో వీధికుక్కల నియంత్రణకు చర్యలుతీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్‌చేస్తున్నారు. వీధికుక్కలకు టీకాలు, స్టెరిలైజేషన్‌ప్రక్రియ వేగవంతం చేయాలని, అవసరమైతే వాటిని జంతుసంరక్షణకేంద్రాలకు తరలించాలని కోరుతున్నారు.

## సమాజసేవకు ప్రతిఒక్కరు పునరంకితం కావాలి

-ప్రత్యేక అధికారి సత్యనారాయణ

**పెద్దేముల్, మే 22, ప్రభాతవార్త:**
సమాజసేవకు ప్రతిఒక్కరు పునరంకితం కావాలని మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ అన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని గుంతలమయమైన రోడ్డుపై తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్, యంపిడిఓ రతన్‌సింగ్‌తో కలిసి ఆయన మొరం (మట్టి) వేయించారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సమాజహితం కోసం ప్రతిఒక్కరు తమవంతు శ్రమదానం చేయాలని అన్నారు. సమాజం మనకు ఏమి ఇచ్చింది అనే ఆలోచన చేయకుండా సమాజానికి మనమేమి చేసామని మనలోమనం ప్రశ్నించుకోవాలని అన్నారు. ప్రతి పనికి ప్రభుత్వంపై ఆధారపడకుండా చిన్నచిన్న పనులు చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకురావాలని పిలుపునిచ్చారు. నిర్మాణం కోసం ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని, అందుకు అందరు చేయూత నివ్వాలని కోరారు.



గుంతలరోడ్డుపై మట్టి వేయిస్తున్న అధికారులు

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు



చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మేనేజర్ నిర్మల తదితరులు

**ఘట్‌కేసర్‌రూరల్, మే22, ప్రభాతవార్త:** పోచారంమున్సిపల్ కార్యాలయంలో సంఘ సంస్కర్త అయిన భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మున్సిపల్ మేనేజర్ నిర్మల ఆధ్వర్యంలో పలువురు మున్సిపల్ సిబ్బంది భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ హైదరాబాదు సంస్థానంలో 26 మందితో దళిత బాలికల పాఠశాలను స్థాపించివారి అభ్యున్నతికిగట్టి పునాదులు వేసిన నాయకుడని అన్నారు. జగన్మిత్రమండలి, మన్యసంఘం, సంఘసంస్కార నాటక మండలి, అహింసాసమాజంనుస్థాపించిహైదరాబాద్ప్రాంతంలో సంఘ సంస్కరణల కై కృషిచేసిన మహానీయుడని అన్నారు. మున్సిపల్ మేనేజర్లు అశోక్, నిర్మల, ఆర్ఐ. సాయిరాజ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన ఎసిపి లక్ష్మీనారాయణ

### ఎసిపికి వీడ్కోలు పలికిన కాంగ్రెస్ నాయకులు



ఎసిపిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే22:** నూతన ఎసిపి లక్ష్మీనారాయణ గురువారం ఏసీపీగా బాధ్యతలు చేపట్టారు. రెండు సంవత్సరాలు ఇక్కడ సేవలు అందించిబదిలీ అయిన ఏసీపీ రంగస్వామి ఆయనకు చార్జి అప్పగించారు. ఈసందర్భంగాఇరువురుఅధికారులనుస్థానికకాంగ్రెస్‌నాయకులు సన్మానించారు. ఎసిపిరంగస్వామికిశాలువాతోసత్కరించి వీడ్కోలు పలికారు. వారిని కలిసినవారిలోపిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కేకేకృష్ణ, తూంపల్లిరాంచంద్రయ్య, కొందుర్గుఎస్సీ సెల్ అధ్యక్షుడు బొరిగె నరేందర్, అడ్వకేట్ బసప్పలు ఉన్నారు.

## భక్తుల కోసం ఉచిత ఆటో సౌకర్యం

### ఆలయ కమిటీ కి ధన్యవాదాలు తెలిపిన భక్తులు



ఉచిత ఆటోలో ఆలయానికి వచ్చిన భక్తులు

**శంషాబాద్. మే 22. ప్రభాతవార్త :** శంషాబాద్ పట్టణంలోని ప్రముఖ దేవాలయమైన శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ వారు ఉచిత ఆటో సదుపాయాన్ని కల్పించారు. ఆలయ వ్యవస్థాపక కమిటీ అధ్యక్షురాలు ధరణి మాత. ధర్మకర్త శివ సాయి దత్తు ఆధ్వర్యంలో ప్రతి గురువారం శంషాబాద్ బస్టాండ్ నుండి ఆలయం వరకు వచ్చే భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నారు. ప్రధానంగా గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయానికి వచ్చే వృద్ధులు చిన్నారులు వికలాంగులకు ఈ ఉచిత రవాణా సౌకర్యం వలన ఎంతో మేలు జరుగుతున్నదని భక్తులు తెలిపారు. భక్తులకు రవాణా సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచిత ఆటోలను ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి గురువారం వచ్చే వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల వారు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. షిరిడి సాయిబాబా ఆశీస్సులతో దేవాలయం మరింత ప్రజాదారణ పొందుతూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కాగడ హారతి కార్యక్రమానికి వేల సంఖ్యలో వచ్చిన భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## నిందితుని ఆచూకీ కోసం గాలింపు

**దౌల్తాబాద్, మే 22, ప్రభాతవార్త:**

పరారీలో ఉన్న నిందితుని ఆచూకీ కోసం గాలింపు చేస్తున్నట్లు దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం దౌల్తాబాద్ మండలంలోని గోకఫస్లావాద్ గ్రామానికి చెందిన తోకని ఏసు (37) అనే వ్యక్తి దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 47/2017, సీసీ నం.261/2017 గల కేసులో నేరస్థుడని, అతనిపై ఈ కేసు నమోదు అయినప్పటి నుండి పరారీలో ఉన్నాడని అన్నారు. గత 3,4 సంవత్సరాల నుండి గ్రామంలో నివసించడం లేదని, గ్రామానికి సైతం రావడం లేదని, గత కొన్ని రోజులుగా ఆ వ్యక్తి కొరకు పోలీసులు గాలింపు చేస్తున్ననేరస్తుని ఆచూకి లభ్యం కాలేదని అన్నారు. ఇందుకుగాను కొడంగల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఆదేశాలతో గోకఫస్లవాద్ గ్రామపంచాయితీలో ప్రకటన విడుదల చేయడం జరిగిందని, ఇట్టి వ్యక్తికి సంబంధించిన ఆచూకి ఎవరికైనా తెలిసిన ఎడల కోర్టులో గాని, దౌల్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లో గాని తెలియపరచగలరని దౌల్తాబాద్ ఎస్సై రవి గౌడ్ తెలిపారు.

## కొనుగోలు కేంద్రం తనిఖీ



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

**కొడంగల్, మే 22ప్రభాతవార్త:**

కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి ఎన్.మోహన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధానానికిప్రభుత్వ గిట్టిబాటు ధరతో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులుసద్వినియోగం చేసుకోవాలన్నారు. కాగా వరి ధానాన్ని ఆరబెట్టితాలే లేనిమంచిధాన్యాన్నికొనుగోలుకేంద్రానికితీసుకురావాలనిరైతులకు సూచించారు. కొడంగల్ వ్యవసాయ సంచాలకులు కె.శంకర్ రాథోడ్, మండల వ్యవసాయఅధికారిజి.తులసి, సెంటర్ ఇంచార్జ్‌లు, రైతులు పాల్గొన్నారు.

# 600 కోట్లతో అభివృద్ధి పనులు : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

### జంగారెడ్డి పల్లి గ్రామంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి



ఇందిరమ్మఇళ్లలబ్ధిదారులకుప్రొసిడింగ్అందజేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

**తలకొండపల్లి మే 22, ప్రభాతవార్త:**

కల్వకుర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాలు గ్రామపంచాయితీ తండాలలో 600 కోట్లరూపాయలతో పలుఅభివృద్ధిపనులు జరుగుతున్నాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం నాడు తలకొండపల్లి మండలపరిధిలోని జంగారెడ్డిపల్లిగ్రామంలోజైబాబు జైభీమ్‌జై సమ్మిదాన్, కార్యక్రమంతోపాటుఇందిరమ్మఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు శంకుస్థాపన చేసేకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంగారెడ్డిపల్లి గ్రామానికి మంజూరైన 18మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి స్థలాలకు భూమిపూజమంజూరైనపత్రాలనుఅందజేశారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలు అమలు జరుపుతున్నామని, కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలోసిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ, బీటీరోడ్లకోసంఇప్పటికే 600 కోట్ల రూపాయలు మంజూరు తెప్పించినట్లు ఆయనతెలిపారు. గతప్రభుత్వంలో తలకొండపల్లి మండలంలో హైదరాబాద్ నుంచి వచ్చే చెత్తను డంపింగ్ యార్డ్ పేరుతో మండలంలోని ఖానాపూర్ శివారులో వేసేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని, ఇక్కడి ప్రజల బాగోగుల కోసం చూడకుండా ఇక్కడి మండల ప్రజలు వ్యాధుల కు గురయ్యే విధంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు పూనుకున్నారన్నారు. అయినా డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయించి ఎంతోమంది నిరుపేద ప్రజలకు విద్యను అందించే విధంగా ఇంటిగ్రేడ్ పాఠశాల నిర్మాణం కోసం 25 ఎకరాల్లో200 కోట్ల రూపాయలుమంజూరుచేయించినట్లు ఆయన తెలియజేశారు. మండలంలో ఎన్నో మిగిలిపోయిన రోడ్లను బీటీ రోడ్లుగా మార్చి వేశామనిముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డికల్వకుర్తిపైప్రత్యేకదృష్టిచూయిస్తున్న ందున మరిన్ని రోజుల మరిన్ని రోజుల్లో అభివృద్ధి పనులు అభివృద్ధి పనులు తీసుకురానున్నట్లు ఆయన తెలియజేశారు. దేశంలోని ప్రజలందరికీ జై బాబు జైభీమ్‌జైసంవిధానంకార్యక్రమంస్ఫూర్తిగానిలిచిందని దేశంకోసం అహింస మార్గంలో దారి చూపినమహాత్మా గాంధీ, రాజ్యాంగ రచయితగా డాక్టర్‌బి. ఆర్‌అంబేద్కర్‌చూపినమార్గాలు ఎంతోమందికి స్ఫూర్తి దాయకమని వారి అడుగు జాడల్లో యువత నడుచుకోవాలని ఆయన తెలిపారు.

దేశానికి స్వాతంత్రం లభించివంద సంవత్సరాలుగడుస్తున్నసందర్భంగావారి ఆశయాలు సూచనలునేటిసమాజానికి తెలియ పరిచేందుకే నిర్వహిస్తున్నట్లు ఆయనతెలిపారు. ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతానరసింహ, జంగారెడ్డిపల్లిమాజీ సర్పంచ్ వరలక్ష్మి రాజేంద్రరెడ్డి, జంగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, మండలప్రత్యేక అధికారి నాగరత్నం, మాజీఎంపిపిలక్ష్మీమీదేవిరఘురాములు, నాయకులు మాజీమండల ఉపాధ్యక్షులుశ్రీనివాస్‌రెడ్డి, డేవిడ్, రేన్‌రెడ్డి, యాదయ్యవెంకటయ్య, రాజేందర్, అంజయ్య, అజీమ్, వెంకటయ్యశ్యామ్ సుందర్ రెడ్డి వెంకట్ రెడ్డి, చంద్రారెడ్డి రాములు, ఉన్నారు.

# చేవెళ్ల ఎస్‌బిఐ నూతన మేనేజరుగా సుమలత

### వినియోగదారులకు సేవలు అందించడమే లక్ష్యం -ఎస్‌బిఐ చేవెళ్ల బ్రాంచి మేనేజర్ సుమలత

**చేవెళ్ల, మే22, ప్రభాతవార్త:** చేవెళ్ల ఎస్‌బిఐ నూతన మేనేజరుగా సుమలతగురువారం బాధ్యతలు తీసుకున్నారు. చేవెళ్ల ఎస్‌బిఐ మేనేజరుగా పనిచేసిబదిలైనసంధ్యనుండి నూతన మేనేజరుగా బదిలిపై చేవెళ్లమేనేజరుగా వచ్చినసుమలత బాధ్యతలు తీసుకున్నారు. నగరంలోని డిడికాలనీ బ్రాంచి మేనేజరు గా పనిచేస్తున్న సుమలతను చేవెళ్ల బ్రాంచి మేనేజరుగా బదిలీ చేశారు. చేవెళ్ల బ్రాంచి మేనేజరుగా పనిచేస్తున్న సంధ్యను డిడికాలనీ బ్రాంచికి బదిలీ చేశారు. ఎస్‌బిఐ చేవెళ్ల బ్రాంచి మేనేజరు గాబాధ్యతలు చేపట్టిన సుమలత మాట్లాడుతూ బ్యాంకుకు వచ్చేకస్టమర్లకుసేవలు అందించమే తమ బ్యాంకు లక్ష్యమన్నారు. వినియోగదారులకుబ్యాంకులావాదేవిలను సకాలంలో చేయడంతో పాటు వ్యవసాయరుణాలు, బిజినేస్ రుణాలను అందిస్తా మన్నారు. బ్యాంకుకు వచ్చిన కస్టమర్లకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు.



ఎస్‌బిఐ బ్రాంచి మేనేజర్‌గా బాధ్యతలు చేపడుతున్న స్వర్ణలత

# శిక్షణ తరగతుల్లో సాంకేతికత జోడించిన జిల్లా విద్యాధికారి సుశీంధర్ రావు




**షాబాద్, మే 22, ప్రభాతవార్త:** బోధనకు సాంకేతికత జోడించి, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యా బోధనలు జరగాలని జిల్లా విద్యా అధికారి సుశీంధర్ రావు అన్నారు. షాబాద్ మండల ప్రాథమిక స్థాయి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు షాద్నగర్ పట్టణంలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్లో కెపాసిటీ బిల్డింగ్ పై ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నాణ్యమైన, సాంకేతికపరమైన విద్యను విద్యార్థులకు అందిస్తే అర్థవంతమైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు. మారుతున్నకాలానికి అనుగుణంగా విద్యాబోధన మెరుగుపరచుకోడానికి ఇలాంటి శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచుకోవాలని, అలాగే అత్యధిక సాంకేతకు ఉపయోగించుకొని బోధించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు వృత్తిపరంగా, సాంకేతిక పరంగా పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ డి. లక్ష్మణ్ నాయక్, ఉపాధ్యాయులు కృష్ణ, అంజయ్య, గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బోధన నైపుణ్యాలు పెంపొందించేందుకే శిక్షణా కార్యక్రమం

**దుద్యాల్, మే22, ప్రభాతవార్త:** సెకండరీ గ్రేడ్ టీచర్ లలో బోధన నైపుణ్యాలు పెంపొందించుటకే శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి విజయరామారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఎస్జిటి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తరగతి గదిలో విద్యార్థులకు మెరుగైన బోధన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నప్పుడు విద్యార్థికి పూర్తిస్థాయి విషయ అవగాహన పొందేలా బోధన సాగాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు బోధనలో బోధన అభ్యసన సామాగ్రిని భాగస్వామ్యం చేయాలని అప్పుడే విద్యార్థి తరగతి గదికి ఆకర్షితుడవుతాడని అన్నారు. పాఠశాల ప్రారంభం ండే విషయాల యొక్క వార్షిక, యూనిట్, పాఠ్య, పీరియడ్ ప్రణాళికలు తయారు చేసుకొని తద ుగుణంగా బోధన చేయాలని సూచించారు. తరగతిగది బోధనలో ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థిగా ూతన విషయాల ు గ్రహించి విద్యార్థులకు బోధించాలన్నారు. ఉపాధ్యాయులు రవీందర్ గౌడ్, శంకరప్ప, సంపత్ కుమార్, వెంకటయ్య, అస్మా బేగం, తేజస్విని, సక్కుబాయి, అశోక్, గౌతమిపాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు విమెన్ ఫర్ ట్రీస్ అవగాహన

**కొడంగల్, మే 22ప్రభాతవార్త** అమృత్ మిత్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించాన విమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బలరాంనాక్ పాల్గొన్నారు. గురువారం కొడంగల్ పురపాలక సంఘం పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణా ప్రభుత్వం తలపెట్టిన అమృత్ మిత్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘం సభ్యుల ద్వారా మొక్కలు నాటుట, వాటి సంరక్షణ బాధ్యతల గురించి వివరించారు. మొక్కలు నాటి వాటి బాగోగులు చూసుకునే బాధ్యత కూడా మహిళా సంఘం సభ్యులదే అని అందుకు గాను స్వయం సహాయక సంఘానికి ఆర్థిక సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పట్టణ సమన్వయ అధికారి ఎం.వెంకటేష్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ భరత్, కమ్యూనిటీ ఆర్గనైజర్ రాజేశ్వరీ, మెప్మా రీసోర్స్ పర్సన్‌లు, స్వయం సహాయక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పరారీ నిందితుని కోసం గాలింపు

**కొడంగల్, మే 22ప్రభాతవార్త:**

కొడంగల్ మండలంలోని చిట్లపల్లి గ్రామానికి చెందిన నిందితుడు మసూద్ కోసం గాలింపు చేపట్టినట్లు ఎస్సై జీవీ.సత్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ కోర్టు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఉత్వర్వు మేరకు 2018లో కొడంగల్ పోలీస్ స్టేషన్‌లో పలు సెక్షన్‌ల కింద నమోదైన కేసులో శిక్ష హారమైన నేరానికి పాల్పడిన మసూద్ పరారీలో ఉన్నందున అతడిని నేరస్తుడిగా కొడంగల్ కోర్టు ఆదేశించడం జరిగిందన్నారు. అందువ్ల ఈ మసూద్ యొక్క ఆచూకీ తెలిసినవారు కొడంగల్ పోలీస్‌స్టేషన్ ఎస్సైకి సమాచారం అందించాలని కోరారు.

# స్కూలు నిర్మాణ స్థల పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి మే 22 ,ప్రభాతవార్త;**

రంగారెడ్డిజిల్లాతలకొండపల్లిమండలానికి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈ నెల 26న రానున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితెలిపారు. రంగారెడ్డిజిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ రెవెన్యూ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపనకార్యక్రమంనిర్వహించేందుకుఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వస్తున్నారని గురువారం నాడు ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించే స్థలాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తాసిల్దార్ నాగార్జున ఎస్సై శ్రీకాంత్ లు పరిశీలించారు. నియోజకవర్గస్థాయిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి ఇప్పటికేరాష్ట్రప్రభుత్వంమొదటివిడతగా 200 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని ఈపనులనుశంకుస్థాపనచేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నందున స్థలపరిశీలన జరిపినట్లుఆయనతెలిపారు. నియోజకవర్గంలోని ఎస్సీఎస్టీమైనార్టీ విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో ఎల్కేజీ నుంచి ఉన్నత విద్య వరకు ఇక్కడే నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ పాఠశాల నిర్మాణానికి 25 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇప్పటికే సర్వే ద్వారా గుర్తించినట్లు తాసిల్దార్ నాగార్జున తెలిపారు ఈ పనులు త్వరలో ప్రారంభించి పూర్తి చేయనున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి తెలిపారు.

## ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం



నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేస్తున్న జయశ్రీ కాంత్

**జిల్లెడుచౌదరిగూడ, మే, 22, ప్రభాతవార్త:** బిసిలందరు ఐఖ్యంగా ఉంటేనే అభివృద్ధిసాధ్యమవుతుందనిబిసిసేనమహిళఅధ్యక్షురాలుప్యాట జయశ్రీకాంత్ అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుంజల్ పహాడ్ గ్రామంలో బిసి సేన మహిళ గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఏర్పాటు చేసిన సమావేంలో ఆమె మాట్లాడుతూ బీసిల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి పథకాన్ని అర్హులందరికి అందేవిదంగా కమిటీ సభ్యులు కృషి చేయాలని అన్నారు. నూతనంగ ఏర్పాటు చేస్తున్న కమిటీల వల్లన ప్రజలకు మెలు జరగాలని అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షురాలిగా బీస చిట్టెమ్మ, ఉపాధ్యక్షురాలు కల్లేపల్లి అలివేలు, ప్రధాన కార్యదర్శి వడ్ల సునీత, కార్యదర్శి వడ్డే లావణ్య, కోశాధికారి కురువ సంధ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బిసి సేన జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు చెన్న బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు మెడికల్ కిట్లు పంపిణీ



**తలకొండపల్లి మే22, ప్రభాతవార్త:** ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీస్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీఈరోజు కల్వకుర్తి నియోజకవర్గం, తలకొండపల్లి మండలంలోని వీరన్నపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బిఆర్ఎస్ పార్టీరాష్ట్ర నాయకులు తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్‌ఉప్పలవెంకటేష్ వీరన్నపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు ఇవ్వడం జరిగింది. గ్రామ ఆశవర్కర్ శోభనూనె రాఘవేందర్ దేవేందర్ పెర్మల యాద నీదియ్య మిన్నాల భరత్ యాదయ్య వెంకటేష్ అన్న మిత్రమండలి సభ్యులతో కలిసి గర్భిణీ స్త్రీలకు కిట్లను పంపిణీ చేయడం జరిగింది.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



అన్నదానంలో పాల్గొన్న భక్తులు, తదితరులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే22 :** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలీపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం ఆధ్వర్యంలో పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. నందిగామమండలం చంద్రాయన్‌గూడ గ్రామానికి చెందిన శ్యామల సిద్ధప్పకుటుంబ సభ్యులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికికృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పట్టణానికి చెందిన జీనికుంటప్రభుగౌడ్ నాలుగుసీలింగ్ ఫ్యాన్‌లను ఆలయానికి విరాళంగా అందజేశారు. జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్, శంకర్ గౌడ్, మంచిరేవుల అశోక్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, ప్రవీణ్‌గౌడ్, పద్మవెంకటేష్, గోరియానాయక్, సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యుడు సింగపాగ లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## ఆర్‌టిసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకుల వినతి



ఆర్‌ఎం శ్రీలత కు వినతిపత్రం సమర్పిస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే 22, ప్రభాతవార్త:** రంగారెడ్డి రీజియన్ ఆర్‌ఎం శ్రీలతను గురువారం ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘంట నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. రిటైర్డ్ ఉద్యోగులు, వారి స్పౌస్ యొక్క హెల్త్ కార్డు వివరాలు నమోదు కొరకు తాండూర్, పరిగి, వికారాబాద్ టీజీఎస్ ఆర్‌టీసీ డిస్పెన్సరీలోఫోటోలుపెట్లాని వినతిపత్రంలో పేర్కొన్నారు. వివరాలు సేకరణకు నమోదు కేంద్రం ఏర్పాటుకు, రిటైర్డు ఎంప్లాయీస్ యొక్క లీవ్స్ డబ్బులు ఇప్పించవలసిందిగా వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వికారాబాద్ డిస్ట్రిక్ రీజనల్ సెక్రటరీ అబ్దుల్ జబ్బార్, స్టేట్‌సెక్రటరీసిద్ధిఖీ, ఉపాధ్యక్షులుఎం.కె.రెడ్డీ, వీరన్న, సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఓ యువకుడు ,రెండు బర్రెలు మృతి



**శంషాబాద్. మే22. ప్రభాతవార్త :** శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని తొండుపల్లిలో విద్యుత్ షాక్ తలిగి ఓయువకుడితో పాటు రెండు పశువులుమృతిచెందాయి. తొండపల్లిగ్రామానికి చెందిన పల్లగొల్లశేఖర్ యాదవ్ అనే యువకుడు తన కుటుంబ సభ్యులతో కలిసి కొన్ని బర్రెలను తెచ్చుకొని పాలనువిక్రయిస్తూ జీవిస్తు న్నాడు. గురువారం ఉదయం వ్యవసాయ పొలం వద్ద వేసిన ఫెన్సింగ్కు ఆనుకొని ఉన్న విద్యుత్ వైర్లు తగిలి ఓ బర్రె మరణించింది. మరో బర్రె కూడా దాని వైపు వస్తుండడంతో గమనించిన శేఖర్ దానిని అడ్డుకోవడానికి ప్రయత్నించి విద్యుత్ తీగలు అంటుకొని ఉన్న ఫెన్సింగ్ వైర్ కలిగి అక్కడికక్కడ మృతి చెందాడు. ఈ విషయం తెలిసి చుట్టుపక్కల ప్రజలు వచ్చి గమనించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 33 సంవత్సరాల వయసు గల శేఖర్ యాదవ్ ఇటీవలనె వివాహం చేసుకున్నాడు. దీనితో శేఖర్ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిందిఆయనతల్లిదండ్రులుబాలమణి శంకరయ్య బోరున విలపిస్తున్నారు. శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చీర్యాలలో హనుమాన్ జయంతి ఉత్సవాలు



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ

**కీసర, మే 22, ప్రభాతవార్త:**
చీర్యాల లక్ష్మీనృసింహ్మస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగాజరిగాయి. ఆంజనేయస్వామికి ఉదయం పంచామృత నవకలశాభిషేకం మన్య సూక్త పారాయణం వివిధ రకాల పుష్పాలు తమలపాకులతో అర్చనచేయడం జరిగింది. హనుమాన్ జయంతి సందర్భంగా నగరంలోని నలుమూలల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త మల్లారపు శ్రీహరిగౌడ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపిడిఓ



ఇందిరమ్మ ఇళ్ల స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

**జిల్లెడుచౌదరిగూడ, మే 22, ప్రభాతవార్త:**
జిల్లెడుచౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం ఇందిరమ్మ ఇళ్లస్థలాలను ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. మండలంలోని పెద్దఎల్కిచర్ల, గాలిగూడ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లస్థలాలను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. ఇళ్లు మంజూరు అయిన లబ్దిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిఓ హన్మంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పాండురంగంగౌడ్, కాంగ్రెస్‌పార్టీ మండలఅధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, మాజీసర్పంచ్ యాదయ్య, బిసిసెల్ మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్ రాములు, మల్లేష్‌యాదవ్, హసన్, నర్సింహులు, ఇద్రిస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నందివనపర్తిలో ఘనంగా హనుమాన్ జయంతి



నందివనపర్తి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**యాచారం, మే 22, ప్రభాతవార్త:**
యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని భక్తాంజనేయస్వామి సహిత శ్రీజ్ఞానసరస్వతి దేవాలయంలో ఘనంగా జయంతి ఉత్సవాలు గురువారం నిర్వహించారు. నందివనపర్తి గ్రామంలో శ్రీహనుమాన్ జన్మోత్సవంలో భాగంగా వైశాఖ బహుళదశమిని పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భక్తాంజనేయునికి అభిషేకం, యువత బైక్ ర్యాలీ ద్వారా నందివనపర్తి క్షేత్ర పరిధిలోని చిన్నచిన్న గూడాల్లో, తండాల్లో, గుట్టల్లో వెలసిన గంటోనిబావి, బొల్లిగుట్టతాండా, నీలిపోచమ్మతాండా, వెంకోనిబావి, పిల్లిపల్లి, కరిద్దొని బావి అయ్యావారిగూడల్లోని హనుమాన్ విగ్రహాలను, దేవాలయాలను సందర్శించి పూజాది కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పవమాన హోమం, పూర్ణాహుతి తమలపాకులతో ఆకుపూజ, అఖండహారతి, ప్రసాద వితరణ. సాయకాలం 6గంటలకు సంకల్పభవన్ పైన ధ్వజారోహణ, రాత్రి 8గం.నుండి హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్ఞానసరస్వతి సేవాసమితి సభ్యులు రాఘవేంద్రశర్మ, మూడేడ్ల వెంకట్‌రెడ్డి, రామనాథం, సంగెం గణేష్, చిన్న జలంధర్‌రెడ్డి, నేర్ర శ్రీశైలం, నిఖిల్, సంతోష్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, నూకం మహేందర్, కొండాపురం లక్ష్మణ్ బర్ల మల్లేష్, సామ బాలరాజు, ఒంగురు సాయి, పంబాల శివాజీ, బర్ల గణేష్, మాతృమండలి సభ్యులు, యూత్ ఫోర్స్ సభ్యులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రఫీ పోటీలో ప్రవళికకు రెండో స్థానం



అవార్డు అందుకుంటున్న ప్రవళిక

**యాచారం, మే 22, ప్రభాతవార్త:**
యాచారం మండలపరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పోలోజు ప్రవళికకు రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీలో రెండవస్థానం బహుమతి సాధించారు. అంతర్జాతీయ జీవవైద్య దినోత్సవ సందర్భంగా బీర్ల భాస్కర్ ఆడిటోరియం ఆదర్శనగర్ హైదరాబాదులో ఫొటోగ్రఫీ కాంపిటీషన్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్స్ సి.సువర్ణ, కాళిచరణ్, ఎస్.కార్తాడే, సెక్రెటరీ తెలంగాణ బయోడైవర్సిటీ బోర్డ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పోటీలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి బహుమతులు ప్రదానంచేశారు. కార్యక్రమంలో ప్రవళికకు రెండవబహుమతి అందజేయడంతో బంధుమిత్రులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మంబాపూర్‌లో ఘనంగా హనుమాన్ జయంతి



స్వామివారి పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

**పెద్దేముల్, మే 22, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో గురువారం శ్రీ హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్‌జయంతి వేడుకలను పురస్కరించుకొని తెల్లవారుజామునుంచి అభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. భజనబృందం అధ్వర్యంలో స్వామివారి పల్లకీసేవ వైభవంగా నిర్వహించారు. ఆంజనేయస్వామి ప్రతిమను వీధులగుండా పల్లకీలో ఊరేగిస్తూ భజనగీతాలు ఆలపించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మెన్ వరప్రసాద్‌గౌడ్, సభ్యులు తాండ్ర విజయ్, భక్తులు పాల్గొన్నారు.

# దేశానికి తెలంగాణ రోల్ మోడల్

**-ఎఐసిసి అధికార ప్రతినిధి చల్ల వంశీచందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



నర్సప్పగూడలో మాట్లాడుతున్న ఎఐసిసి మెంబర్ చల్ల వంశీచందర్‌రెడ్డి

**నందిగామ, మే 22, ప్రభాతవార్త:**
అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరుచేసి వారి సొంతింటికలను సాకారం చేస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. గురువారం నందిగామ మండలం నర్సప్పగూడగ్రామంలో మాజీసర్పంచ్ కావలి కృష్ణ ఆధ్వర్యంలో నిరుపేదల ఇండ్లనిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేసిందన్నారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్ వంటి త్యాగధనుల ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లనిర్మాణానికి రూ.5లక్షలు అందజేస్తుందన్నారు. ఎఐసిసి అధికార ప్రతినిధి చల్లా వంశీచందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో అమలు చేయని పథకాలను సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ అమలు చేస్తూ దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపారన్నారు. అంతకు ముందు నర్సప్పగూడలో గోమాతకు పూజ చేసిన అనంతరం చేపట్టిన జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ పాదయాత్రలో కాంగ్రెస్ అభిమానులు అడుగడుగునా ఇరువురి నేతలపై పూలవర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్‌చైర్మన్ బాబర్‌ఖాన్, మాజీ ఎంపిపి ఎం.శివశంకర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, పి.రఘు, ఉమ్మడి మండల కాంగ్రెస్‌పార్టీల అధ్యక్షులు జంగ నరసింహులు, జి.హరినాథ్‌రెడ్డి, జె.సుదర్శన్‌గౌడ్, కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, జటావత్ రాజు నాయక్, పసుల బుచ్చయ్య, పురుషోత్తంరెడ్డి, పాండురంగారెడ్డి, జితేందర్‌రెడ్డి, గబ్రు చవాన్, జి.నవీన్‌గౌడ్, శ్రీను, నీరటి రవీందర్, మంకాల శ్రీశైలం, విగ్నేష్‌రెడ్డి, కురువ పర్వతాలు, సుక్యానాయక్, కాట్నా బాలరాజు, జగ్గ శేఖర్, మీసేవ నర్సింలు, చీకుర్తి సుదర్శన్, వెంకటాచారి, పాతలావత్ శ్రీను, సాలయ్య, రాయికల్ శ్రీనివాస్, అంజు, రూప్ సింగ్, యాదగిరిగౌడ్, నవపేట్ రవీందర్‌గౌడ్, చిందం నరసింహులు, జటావత్ లక్ష్మణ్‌నాయక్, సోమ్లానాయక్, బిచ్చ, బి.జంగయ్యగౌడ్, జాల గూడెం రాజు తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పట్టా పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

**యాచారం, మే 22, ప్రభాతవార్త:**
నేడు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు పట్టాల పంపిణీ ఎమ్మెల్యే చేతుల మీదుగా చేయనున్నట్లు ఇన్చార్జ్ ఎంపిడిఓ శైలజ తెలిపారు. గురువారం శైలజ విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతులమీదుగా అందజేయున్నట్లు తెలిపారు. యాచారం మండల కేంద్రంలోని రైతువీధికి భవనంలో శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు ఉంటుందన్నారు. ఈకార్యక్రమానికి మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు హాజరు కావాలని కోరారు.

## అంకిరెడ్డిగూడ రూపురేఖలు మారుస్తా

**-పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే**



పాఠశాల భవననిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ, మే 22, ప్రభాతవార్త:**
అంతిరెడ్డిగూడ గ్రామాన్ని అన్ని మౌలిక వసతులతో తీర్చిదిద్ది రూపురేఖలు మారుస్తానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గ్రామస్థులకు హామీ ఇచ్చారు. గురువారం నందిగామమండలం అంతిరెడ్డిగూడగ్రామంలో హెచ్ఎండిఏ, ఎస్డిఎఫ్ నిధులతో పాఠశాల భవననిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం జంగోనిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎం.శివశంకర్‌గౌడ్, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, కొత్తూరు మండలపార్టీ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, జైసుదర్శన్‌గౌడ్, మాజీ ఎంపిటిసిలు దేపల్లె కుమార్‌గౌడ్, కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దేపల్లె శంకరయ్యగౌడ్, పసుల బుచ్చయ్య, తుమ్మల నరసింహులు యాదవ్, డి.మల్లేష్‌గౌడ్, శ్రీశైలం గౌడ్, అంజుయాదవ్, మంకాల శ్రీశైలం, మేక్కొండ రామస్వామి, సి.కృష్ణ గౌడ్, బి.జంగయ్యగౌడ్, బి.కృష్ణారెడ్డి, బొమ్మగళ్ళ నర్సింలు, ఏకుల అంజయ్య, తడకల జంగయ్య తదితరులు ఉన్నారు.

**నేను చదివిన పాఠశాల రుణం తీర్చుకుంటా: ఎమ్మెల్యే**

మన మండలం, మన గ్రామం, మన పాఠశాల అభివృద్ధికి పార్టీలకతీతంగా చేయిచేయి కలుపుదాం ఏకాభిప్రాయంతో హైస్కూల్, ప్రైమరీస్కూల్‌ను కార్పొరేట్‌స్థాయిలో అన్నిహంగులతో, అన్నిమౌలిక సదుపాయాలతో నిర్మించుకుందామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టంచేశారు. అందరి ఏకాభిప్రాయంతోనే పాఠశాల నిర్మాణానికి నడుము బిగిద్దాం అన్నారు. ఈసమావేశంలో ఆయా పార్టీలనాయకులు, పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయుల సలహాలు సూచనలపై చర్చ కొనసాగింది. ఇందులో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రహరీ లేక...మందుబాబులకు అడ్డాగా...



పాఠశాల పై కప్పుపై మద్యం సీసాలు

**దుద్యాల్, మే 22, ప్రభాతవార్త:**
వేసవి సెలవులు కావడంతో పాఠశాలలో పర్యవేక్షణ లేక మండలంలోని ఈర్లపల్లి ప్రాథమిక పాఠశాల మందుబాబులకు అడ్డాగా మారింది. సాయంత్రం వేళల్లో మందుబాబులు పాఠశాలలో మద్యం సేవించి మద్యం సీసాలు పాఠశాల ఆవరణలోనే పడేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు వాపోతున్నారు. చీకటి పడిందంటే చాలు మందు బాబులు పాఠశాలలో మద్యం తాగడానికి వస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు. జూన్‌లో పాఠశాలలు పునఃప్రారంభం కా నున్న నేపథ్యంలో పరిస్థితి ఇలానే ఉంటే విద్యార్థులకు రోజు ఉదయం మద్యం సీసాలే దర్శనమిచ్చే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ప్రహరీ నిర్మిస్తే పాఠశాలకు, విద్యార్థులకు రక్షణగా ఉంటుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

**నవాబుపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
నిరుపేదల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి గురువారం మండల పరిధిలోని చించల్‌పేటలో చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య భూమిపూజ చేశారు. ఇళ్ళు మంజూ రైన వారికి ధృవీకరణ పత్రాలను అంజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరవుతాయని అన్నారు. ఖాళీస్థలం ఉండి ఇంటికోసం అర్హత ఉన్న వారందరు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నారని వారి దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీ లించి ఇంటిని మంజూరు చేస్తారని అన్నారు. ఇందులో ఎలాంటి పైరవీలకు తావు లేదని అర్హత ప్రామాణికంగా ఎంపిక ఉంటుందని అన్నారు. ఒక ఇంటినిర్మాణానికి లక్షలరూపాయల నిధులు అందు తాయని వాటిని దశలవారీగా అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పోలీసు రాంరెడ్డి, ఏఎంసి చైర్మన్ గీతాసింగ్, ఎంపిడివో అనురాధ, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దెమర్రిలో ఘనంగా స్వామివార్ల కల్యాణోత్సవం

**-బ్రహ్మోత్సవాలలో భాగంగా పాల్గొన్న నాయకులు, భక్తులు**



కల్యాణోత్సవంలో పాల్గొన్న నాయకులు, ఆలయకమిటీ, భక్తుల దృశ్యం

**శామీర్‌పేట, మే 22, ప్రభాతవార్త:**
ఉద్దెమర్రిలో పూర్వం అక్కన్న-మాదన్నలు నిర్మించిన శివకేశవుల ఆలయంలో శ్రీస్వామివార్ల కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. గురువారం మూడుచింతల పల్లి మండలంలోని ఉద్దెమర్రిలో శ్రీవిష్ణు, శివ ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీవేంకటేశ్వరస్వామి, శ్రీభవాని రామలింగేశ్వరస్వామి వార్ల దివ్య కల్యాణోత్సవం కన్నుల పండుగా జరిగింది. ఆయలంలో మూడురోజులపాటు బ్రహ్మోత్సవాలను ఆలయ కమిటీ దేవస్థానం వారు నిర్వహిస్తున్నారు. శ్రీస్వామి వార్ల కల్యాణోత్సవం తరువాత ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం,సుధీర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉద్దెమర్రి నర్సింహ్మారెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, ఆలయకమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరి, కమిటీ ధర్మకర్త సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీసర్పంచ్ దోసకాయల వెంకటేశ, కాంగ్రెస్ నాయకులు జి.మహేందర్‌రెడ్డి, బి.జగన్నాథం, పి.బాలనర్సింహ్మా, పలువురు నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమాజశ్రేయస్సుకు కీలకం

**-జిల్లా ఎహెచ్‌టియు టీం ఇంచార్జి ఇన్స్పెక్టర్ షేక్ అన్వర్‌పాషా**

**పూడూరు, మే 22, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయులు సమాజశ్రేయస్సుకు అత్యంత కీలకపాత్ర పోషిస్తారని వికారాబాద్ జిల్లా ఎహెచ్‌టియు టీం ఇంచార్జి ఇన్స్పెక్టర్ షేక్ అన్వర్ పాషా అన్నారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశానుసారం గురువారం చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్, పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి ఆదర్శ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు మానవ అక్రమరవాణా(హ్యూమన్ ట్రాఫికింగ్), జువైనల్ జస్టిస్(జెజె)చట్టం, లైంగిక నేరాలనుండి పిల్లల రక్షణ (పోక్సో) తదితరచట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భద్రత, సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్రముఖ్యమైందన్నారు. పాఠశాలల్లో పిల్లలు ఎదుర్కొనే వివిధరకాల సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జెజెచట్టం ప్రకారం బాలల హక్కులు వారి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, పోక్సో చట్టం కింద లైంగిక నేరాల నిర్వచనం గురించి వివరించారు. పిల్లలు ఏదైనా ప్రమాదంలో ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పాఠశాలస్థాయిలో విద్యార్థులకు చట్టాలపై అవగాహనకల్పిస్తే మరింత మేలు జరిగే అవకాశం ఉందన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడు ప్రజల భద్రతకు కృషిచేస్తుందని వివరించారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు, ఎహెచ్‌టియు హెడ్‌కానిస్టేబుల్ అలిమోద్దీన్ పాల్గొన్నారు.

## సరస్వతీ పుష్కరాలలో పాల్గొన్న వైఎస్ఆర్



త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరిస్తున్న సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, మే 22, ప్రభాతవార్త:**
12సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరాలలో స్నానం చేయడం పుణ్యఫలం ఇస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో గురువారం సరస్వతీనది పుష్కరాలలో పాల్గొన్నారు. గోదావరి, ప్రాణహిత నదులు కలిసి అంతర్వాహినిగా ఉద్భవించిన సరస్వతీ నది(త్రివేణీసంగమం)లో సుదర్శన్‌రెడ్డి పుణ్యస్నానం ఆచరించారు. అనంతరం కాళేశ్వర-ముక్తీశ్వరస్వామి దేవాలయంలో స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 12సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరాలలోపాల్గొనడం ద్వారా శుభం కల్గుతుందని పేర్కొన్నారు.

## గీతామందిర్‌లో పూజలు..అన్నప్రసాద వితరణ

**ఘట్‌కేసర్, మే 22, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లోని గీతామందిర్‌లో గురువారం ఆత్మబోధపీఠం వ్యవస్థాపకులు శ్రీసదానందయోగీశ్వరుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు, శ్రీమద్భగవద్గీత భక్త సమాజం సభ్యులు ఉదయం 5గంటల నుంచి 108 హనుమాన్‌చాలీసా పారాయణం చేశారు. ఆలయాన్ని వివిధరకాల పూలు, మామిడి, అరటి, కొబ్బరి తోరణాలతో అలంకరించారు. హనుమాన్‌జయ ంతి సందర్భంగా దీక్షపరులు, భక్తులు అధిక సంఖ్యలో వచ్చి హనుమాన్‌ను దర్శించుకొని అభిషేకం, ఆకుపూజ, చంధన పూజ, వడమాల సమర్పించి భక్తితో పూజలు చేశారు. శుక్రవారం ఉదయం అఖండ హరేరామ సంకీర్తన సప్తాహం నిర్వహిస్తారని తెలిపారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యాయాదవ్ ఆధ్వర్యంలో స్వామికి నైవేద్యం సమర్పించి హనుమాన్‌దీక్షాపరులకు, భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. భక్తులు అధికసంఖ్యలోవచ్చి బారులుతీరి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు వెంకట్‌రెడ్డి, బొక్క మల్లారెడ్డి, మన్నె సత్తిరెడ్డి, భరత్, ఆత్మారాం, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు బచ్చు ప్రమోద్‌గుప్త, మాజీ వార్డుసభ్యులు కొరుబోతు నాగరాజు, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, నాయకులు సార మురళీగౌడ్, పొతుకని మల్లికార్జున్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయుడిలా అసాధ్యాన్ని సుసాధ్యం చేయాలి

**-చౌడమ్మగుట్టలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే శంకర్**



ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఆశీర్వదిస్తున్న పూజారులు

**షాద్‌నగర్, మే 22, ప్రభాతవార్త:**
ఉన్నతమైన ఆలోచనా విధానం.. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే తెగువ ఆంజనేయుడి సొంతమని ఆస్వామిని నమ్ముకున్న వారికి ఎలాంటి భయం అవసరంలేదని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. హనుమాన్‌జయంతి సందర్భంగా పట్టణశివారులోని చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే శంకర్, ఆయనభార్య అనురాధ, తదితర కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పురోహితులు ఎమ్మెల్యేతోపాటు ఆయన కుటుంబసభ్యులకు ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అసాధారణ కార్యదక్షత, భయాన్ని, నిరాశ, నిస్పృహలను దరిచేరనివ్వని ధీశక్తి హనుమ సొంతమన్నారు. ఎమ్మెల్యేవెంట మాణిక్యం ఉన్నారు.

## మద్దతు ధరతోపాటు బోనస్ పొందండి

**-సింగిల్‌విండో చైర్మన్ చిట్టెం దామోదర్‌రెడ్డి**



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సింగిల్‌విండో చైర్మన్

**కొందుర్గు, మే 22, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతుధరతోపాటు బోనస్‌గా రూ.500 అదనంగా పొందాలని సింగిల్‌విండో చైర్మన్ చిట్టెం దామోదర్‌రెడ్డి రైతులను కోరారు. గురువారం ఆయన మండలపరిధిలోని ముట్పూరుగ్రామంలో కొందుర్గు వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సింగిల్‌విండో డైరెక్టర్ తుమ్మలపల్లి జితేందరరెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయరంగానికి పెద్దపీటవేస్తున్నారని, అందులో భాగంగానే రైతులు అహర్నిషలు కష్టించి పండించిన ధాన్యానికి మద్దతు ధర కేటాయించి కొనుగోలు చేయిస్తున్నారని, అంతేకాకుండా సన్నవడ్లకు రూ.500 అదనంగా బోనస్ కల్పించిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి లాభం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో సిఈవో మైముద్దిన్‌షరీఫ్, పార్టీ నాయకులు పురుషోత్తంరెడ్డి, తూంపల్లి బోయ రామచంద్రయ్య, నర్సింలు, అంతి రెడ్డి, గోపాల్‌తోపాటు వ్యవసాయ, సింగిల్‌విండో సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హానికారక పరిశ్రమలు మాకొద్దు

**-మీర్జాపూర్ గ్రామస్థుల ఆవేదన**



సమావేశంకోసం వచ్చిన మీర్జాపూర్ గ్రామస్థులు

**పూడూరు, మే 22, ప్రభాతవార్త:**
కాలుష్యంతో ప్రజలు, పశువులకు హానిచేసే పరిశ్రమలు మాకొద్దంటూ పలువురు గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేశారు. పూడూరు మండలం పరిధిలోని మీర్జాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 17లో మెస్సర్ సుందర్ సింథటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం అధ్వర్యంలో నూతనంగా రెసిన్ తయారీ పరిశ్రమను నెలకొల్పేందుకు గురువారం పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకోసం ప్రభుత్వ యంత్రాంగం సమావేశాన్ని ఏర్పాటుచేసింది. ఈప్రజాభిప్రాయ సేకరణకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ రావల్సి ఉండగా, అనివార్యకారణాలవల్ల హాజరు కాలేరని తహసీల్దారు భరత్‌కుమార్ తెలిపారు. మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణకోసం సమావేశాన్ని ఎప్పుడు నిర్వహించేది తర్వాత వెల్లడిస్తామని వివరించారు. దీంతో సమావేశం వాయిదాపడింది. ఇదిలా ఉండగా పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం సమాచారాన్ని తెలుసుకున్న పలువురు రైతులు అక్కడికి చేరుకొని వ్యవసాయ పంటలకు హానిచేసే పరిశ్రమలు మాకొద్దు అంటూ విలేకరులతో ఆందోళన వ్యక్తంచేశారు. ప్రస్తుతం నెలకొల్పదలిచిన పరిశ్రమ పక్కనే గతంలో ఇదే యాజమాన్యం సుందర్ సింథటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున ప్లైవుడ్ పరిశ్రమను ఏర్పాటు చేసిందని దీనిగొట్టంనుండి వెలువడేపొగతో చుట్టుప్రక్కల ఉన్న వ్యవసాయపొలాల్లో పండించేపంటలు నల్లగా మసిరూపంలోమారి తీవ్ర నష్టాలకు లోనవుతున్నామని వివరించారు. కాలుష్యంతో పంటలతోపాటు పశువుల మేతకూడా మసిబారడంతో ప్రజలు, పశువులు రోగాల బారిన పడే అవకాశం ఉందని ఆవేదన చెందారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళదామని తాము ఇక్కడికి వస్తే సమావేశం వాయిదా పడిందని వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి గతంలో ఇక్కడ నెలకొల్పిన పరిశ్రమను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు.

**పరిశ్రమలవల్ల పంటల నాణ్యత లోపిస్తుంది..**

పూడూరుమండలం మీర్జాపూర్ గ్రామంలోని 17సర్వేనెంబరు భూమిలో సుందర్ సింథటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున ప్లైవుడ్ పరిశ్రమను ఏర్పాటు చేయడంతో చుట్టుప్రక్కల పొలాల్లో సాగుచేస్తున్న పంటలు కాలుష్యంతో పంటదిగుబడి తగ్గి నష్టాలపాలవుతున్నామని రైతులు వడ్డెనర్సింలు, శేఖర్‌లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఇలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయడంవల్ల రైతులకు ఏమాత్రం మేలు జరుగదని, వీటికి ఇక్కడ అనుమతులు ఇవ్వకూడదని కోరారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

**ఘట్‌కేసర్, మే 22, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఉదయంనుంచే భక్తులు స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండల దీక్ష కొనసాగిస్తున్న హనుమాన్ మాలధారులు పూజలు చేసి కొండగట్టుకు బయలుదేరారు. శ్రీఅంజనేయస్వామికి ఆకుపూజ, చంధన అలంకరణ, అభిషేకాలుచేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ ప్రసన్నవీరాంజనేయస్వామి ఆలయంలో స్వామిని అధికసంఖ్యలో భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ కొంతం రాంరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, కొంతం నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. ఘట్‌కేసర్‌పట్టణంలోని ప్రధాన చౌరస్తాల్లో కాషాయపు జెండాలు కట్టి జైహనుమాన్ నినాదాలతో హోరెత్తించారు. బాలాజీనగర్ గీతామందిర్‌లో, ఎన్ఎఫ్‌సినగర్ విశ్వేశ్వరగిరి క్షేత్రం, శ్రీకళ్యాణకోదండరామాలయం, ఘణాపూర్ శ్రీసీతారామాంజనేయస్వామి, ఎదులాబాద్ ఊరహనుమాన్, మర్రిపల్లిగూడ, కొండాపూర్, అంకుశాపూర్, అవుషాపూర్, మాదారం తదితర చోట్ల హనుమజ్జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా పలు దేవాలయాల్లో భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.